## కాణిపాకం పోలీస్ స్టేషన్ భవనం మార్పిడి



కాణిపాకం, స్వర్ణ సాగరం మే 6

కాణిపాకం పోలీస్ స్టేషన్ మార్పిడి. కాణిపాకం శ్రీ వరసిది వినాయక స్వామివారి దేవస్థానం ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ పుష్కరిని వద్ద ఉన్న పోలీస్ స్టేషన్ భవనం మార్పిడి బుధవారం నూతన భవనానికి ప్రత్యేక పూజలు చేసి మార్పు చేయడమైనది, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మణి నాయుడు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు , సి.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, దేవస్థానం ఏఈఓ ధనంజయ, ఇంజనీరింగ్ శాఖ ఏఈలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

పెళ్లకూరు స్వర్ణసాగరం మే 6.





మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన సంచి సిద్ధార్థన (48) బుధవారం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. స్థానిక సమాచారం మేరకు వివరాలు. గ్రామానికి చెందిన సిద్ధార్థన గొర్రెల మేపుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మేత కోసం గొర్రెల మందను గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల్లోకి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై ఉరుములు మెరుపులతో కూడిన చినుకులు పడ్డాయి. అదే సమయంలో పిడుగు పడడంతో సిద్ధార్థన అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న రెవెన్యూ పోలీస్ యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన సిద్ధార్థన పిడుగుపాటుకు మృతి చెందడంతో ఆ కుటుంబం జీవనాధారం కోల్పోయింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పంట నష్ట రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే అరవ శ్రీధర్



స్వర్ణ సాగరం న్యూస్,చిట్వేలి

చిట్వేల్ మండలం మలేమాపురం గ్రామంలో గాలి వాన కారణంగా నష్టపోయిన అరటి, మరియు మొక్కజొన్న నూగు పంటలను ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట నష్టంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కన్నీరు పెట్టుకున్న రైతు సానేపల్లి రామచంద్ర కు ధైర్యం చెబుతూ, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, మాజీ ఎంపీటీసీ ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, మద్దూరి మన్మధ, గొబ్బిళ్ళ చంగల్ రాయుడు, బొంతల నాగేశ్వరరావు,పెద్దం గారి సాయి, మాదినేని రాజా,పవన్ రాజు, తోట శివప్రసాద్,చీణా కూటమి నాయకులు, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో ఉచిత మెడికల్ క్యాంప్

ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రజలకు సేవ



స్వర్ణ సాగరం డోర్నకల్ 06

ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాలతో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో బుధువారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్ పర్సన్ మాధ లావణ్య శ్రీనివాస్,స్థానిక సిఐ చంద్రమౌళి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు, రక్తపోటు (బీపీ )మధుమేహం (షుగర్ )పరీక్షలు,చేసి అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రమీల, హేమలత, విజయ, నాయకులు హరి కృష్ణ, ఖాదర్ బాబా, డా. సుమిల్ కుమార్, డా.విజేష్ వర్మ,డా.శ్రావణి,డా రేణుక తదితరులు పాల్గొన్నారు

# “చంద్రబాబుకు ‘గునపం’ గుర్తే కరెక్ట్

- కాకాణి ఉద్ఘాటన”
- అభివృద్ధి అంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగింది.
- కాకాణి తో ఫోటోలు సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డ యువకులు

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం







మండలం లోని ఈపూరు, రొయ్యలపాలెం గ్రామాలలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. దువ్వూరు విశ్వ మోహన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న మహాలక్ష్మి అమ్మవారి ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు కాకాణికి ఘన స్వాగతం పలికారు. యువకులు ఆయనతో ఫోటోలు, సెల్ఫీల కోసం పోటీ పడ్డారు. ఈపూరు గ్రామంలో అనంతరాజు వేణుగోపాల్ గారి నివాసంలో కార్యకర్తలతో సమావేశమై పలు అంశాలపై చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పదవి నుంచి వైదొలిగిన తర్వాత రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. జగన్ గారి పరిపాలన ఎంతో బ్రహ్మాండంగా ఉండేదని, ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు స్పష్టంగా బేరీజు వేసుకుంటున్నారని పేర్కొన్నారు.జగన్ హయాంలో పాలన అద్భుతంగా సాగిందని ప్రజలు ఇప్పటికీ చర్చించుకుంటున్నారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం నాయకులు మహానాడు ఎక్కడ నిర్వహించాలనే అంశంపై పరస్పరం పోట్లాడుకుంటున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలతో పాటు కందుకూరు కలిపి మొత్తం 11 స్థానాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ కాలం నుంచే ప్రజలతో సహా అందరికీ గునపంతో వెన్నుపోటు పొడవడం అలవాటు చేసుకున్నారని, ఆయన రాజకీయ జీవితంలో వెన్నుపోట్లు తప్ప వేరేది లేదని తీవ్రంగా విమర్శించారు. బీదా రవిచంద్ర తనపై జోస్యం చెబుతున్నానని వ్యాఖ్యానించడంపై స్పందిస్తూ, తాను జోస్యం చెప్పడం కాదని, ప్రజల నాడిని చెబుతున్నానని స్పష్టం చేశారు. కూటమి పాలనపై ప్రజల్లో ఉన్న స్పందనను గమనించిన తర్వాతే తాను ఈ విషయాలు చెబుతున్నానని తెలిపారు.తాను జ్యోతిష్యాన్ని చెప్పేవాడిని కాదని, వాస్తవాలనే చెబుతున్నానని పేర్కొన్నారు. టిడిపి నాయకులు పచ్చ కళ్లద్దాలు తీసి వాస్తవాలను చూడాలని సూచించారు. కూటమి పాలనలో జరుగుతున్న మోసాలను తాము స్పష్టంగా ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు.జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తోందని, గత ఐదేళ్లలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు వంటి అనేక మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. జగన్ నాయకత్వంలో ప్రతి వర్గానికి మేలు జరిగిందని పేర్కొన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా గ్రామాల్లో కొత్తగా చెప్పుకునే పనులు చేయలేకపోయిందని విమర్శించారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో అవకతవకలు జరుగుతున్నాయని, సైకిళ్ల కొనుగోళ్లలో డీలర్ల దగ్గర కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి ఒంటరిగానే ఎన్నికల బరిలోకి దిగి గెలిచారని, ఆయన ధైర్యాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేర్చుకోవాలని సూచించారు. తమిళనాడులో కూడా నాయకులు ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తున్నారని గుర్తు చేశారు. 40 ఏళ్ల అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు ఒక్కసారైనా ఒంటరిగా పోటీ చేసి గెలిచారా అని ప్రశ్నించారు. ప్రజల ఆశీస్సులు లేకనే ఆయన ఎప్పుడూ ఇతరులపై ఆధారపడుతున్నారని విమర్శించారు.జగన్ మోహన్ రెడ్డి పేరును ఉచ్చరించే అర్హత కూడా కూటమి నాయకులకు లేదని వ్యాఖ్యానించారు. బీదా రవిచంద్ర ప్రజల్లో పోటీ చేసే సత్తా లేక దొడ్డిదారిన ఎమ్మెల్సీ అయ్యారని విమర్శించారు. తాము ప్రజల్లో ఉండి రెండుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచి, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించామని తెలిపారు. కూటమి రాజకీయాలను నమ్ముకున్న చంద్రబాబు, జగన్ ధైర్యానికి సరితూగడని పేర్కొన్నారు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం వెన్నుపోటుతోనే ప్రారంభమైందని, ఆయనకు ‘సైకిల్’ గుర్తుకంటే ‘గునపం’ గుర్తే సరైనదని వ్యాఖ్యానించారు. నందమూరి తారక రామారావు గారు చంద్రబాబును ‘దశమ గ్రహం’ అని పిలిచేవారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని లాక్కుని ఆయనకే వెన్నుపోటు పొడిచిన చరిత్ర చంద్రబాబుదని విమర్శించారు.టీడీపీకి సైకిల్ గుర్తు కంటే ‘గునపం’ గుర్తే బాగుంటుందని, చంద్రబాబు ఎవరినైనా వెన్నుపోటు పొడవడానికి గునపంతో సిద్ధంగా ఉంటాడని అన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటామని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధిస్తుందని, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 11 అసెంబ్లీ స్థానాలతో పాటు నెల్లూరు, తిరుపతి పార్లమెంట్ స్థానాలను కూడా భారీ మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి నాయకులు పద్ధతి మార్చుకుని ప్రజలకు మంచి పనులు చేయాలని సూచించారు.అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలకు అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

## “రౌడీయిజం” “గంజాయి” బ్యాచ్ పై పోలీస్ “ఉక్కుపాదం”

కామాక్షి నగర్ లో కాటన్ సెర్చ్ హెల్మెట్ ధారణ పై ప్రత్యేక అవగాహన






తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 6

రౌడీయిజం గంజాయి బ్యాచ్ పైపోలీస్ ఉక్కు పాదం మోపుతోందని

కామాక్షి నగర్ లో కాటన్ సెర్చ్ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.మండలంలోని కామాక్షి నగర్ కాలనీలో బుధవారం జిల్లా ఎస్పీ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం కృష్ణపట్నం పోర్టు సిఐ రఘుబాబు ఎస్ఐ వీరేంద్రబాబు ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ నిర్వహించారుఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు.హెల్మెట్ ధారణ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై వీరేంద్రబాబు పాత్రికేయులతో మాట్లాడారుఇటీవలకామాక్షి నగర్ లో రౌడీయిజం గంజాయి బ్యాచ్ సంచారం సమాచారం పోలీసులకు పక్కాగా అందడంతో కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు.కొందరు ఇక్కడ నివాసాలు ఏర్పరచుకొని అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పక్కా సమాచారం తమ వద్ద ఉందన్నారు.లైసెన్స్ లేని వాహనాలను గుర్తించి సీట్ చేస్తామన్నారు.పద్ధతి మార్చుకొని సన్మార్గంలో మెలగాలని హెచ్చరించారు.ఇటీవల రాష్ట్రంలోఇతర ప్రాంతాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడంతో ప్రమాదాలకు గురై మృతి చెందుతున్నారని తెలిపారు.ఈ విషయమై బైక్ ప్రయాణికులకుహెల్మెట్ అవసరాన్ని రక్షణను తెలియజేసే క్రమంలో తమ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు

## పూతలపట్టులోవైభవంగా మహా కుంభాభిషేకం.





పూతలపట్టు స్వర్ణ సాగరం మే 6

పూతలపట్టు మండల కేంద్రంలోని శ్రీ వరదల స్వామి ఆలయంలో బుధవారం మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది కొన్ని సంవత్సరాలుగా గర్భగుడిలోనే మూల స్తంభాన విగ్రహాల మూలన పడ్డాయి ఈ క్రమంలో వైసిపి రాష్ట్ర మేధావుల వేదిక కార్యదర్శి శ్రీ జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసికట్టుగా పెద్ద ఎత్తున మహా కుంభాభిషేకాన్ని నిర్వహించారు వరదరాజుల స్వామి సతీ సమేతంగా విగ్రహాలను ప్రదర్శించనున్నారు మొదటి రోజైన బుధవారం కుంభాభిషేకాన్ని నలమూలల గ్రామాల నుంచి భక్తుల పెద్ద ఎత్తున హాజరయ్యారు గురువారం నూతనంగా నిర్మించిన వీరాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన జరగనుంది మూడు రోజులపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు

# మొలక పోలేరమ్మ జాతరలో పాల్గొన్న కాకాణి







ముత్తుకూరు.. స్వర్ణ సాగరం

మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో వెలసిన గ్రామదేవత మొలక పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి వచ్చిన కాకాణికి ధర్మకర్త కరణం ప్రసాద్, రాగాల వెంకటేశ్వర్లు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, భక్తుల కోలాహలం మధ్య ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దాదాపు 20 సంవత్సరాల తర్వాత గ్రామస్థులందరూ ఏకతాటిపైకి వచ్చి ఐకమత్యంతో జాతర నిర్వహించడం ఆనందదాయకమని కాకాణి పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల నిర్వహణలో గ్రామస్థులు, భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చూపుతున్న చొరవ, అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కొనియాడారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టేలా దీవించాలని కోరారు. సామూహిక కార్యక్రమాలు కావొచ్చు, వ్యక్తిగత అవసరాలు కావొచ్చు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాకాణి స్పష్టం చేశారు. భక్తి, సేవా దృక్పథంతో ప్రజల మధ్య ఉంటూ పార్టీ నాయకత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తామని తెలిపారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. తనను ఆహ్వానించిన ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు, ఉత్సవ కమిటీకి, గ్రామ పెద్దలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఎంపీపీ గండవరం సుగుణ, మాజీ ఎంపీటీసీ కారంచేటి ప్రసాద్ శర్మ, నాయకులు చింతాల రమణయ్య, యువ నాయకులు రాగాల కోదండయ్య, గండవరం సూరి, గుండాల మల్లికార్జున్ రెడ్డి, గుండాల శ్రీనివాసులు రెడ్డి షేక్ మస్తాన్ (అగ్ని) తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ ఎలిప్యాడ్ వద్ద మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 06.

శ్రీ సిటీ ఎలిప్యాడ్ వద్దకు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఘన స్వాగతం పలికారు.శ్రీ సిటీలో 1000 కోట్ల రూపాయల పెట్టుబడులతో నిర్మిస్తున్న క్యారియర్ ఏసీ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బుధవారం విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఓ పుష్పం అందజేసి, ఘన స్వాగతం పలుకుతూ.. శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అనేక పరిశ్రమలను తీసుకువచ్చి,ఉద్యోగ ఉపాధి కల్పనకు అవిరళ కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.

## పోలేరమ్మ అమ్మవారు కుటుంబ సమేతంగా దర్శించుకున్న బిజెపి నేత.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి.??

స్వర్ణ సాగరం నాయుడుపేట మే 06.



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలో మే మూడో తారీకు నుండి ఆరో తారీకు వరకు పోలేరమ్మ జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజులో భాగంగా అమ్మవారు ప్రత్యేక అలంకారంలో ప్రజలకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి తన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనకు శాలువాతో సత్కరించారు. తర్వాత వారు అమ్మవారికి పూలు పండ్లు పూజ సామాగ్రిని అందించారు. అనంతరం వేద పండితులు దయాకర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పోలేరమ్మ ఆశీస్సులు సులూరుపేట నియోజకవర్గం మరియు ఈ రాష్ట్ర ప్రజలందరి పైన ఉండాలని అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన కోరుకున్నారు. ఆయన వెంట కమిటీ సభ్యులు మరియు పోలేరమ్మ ఆలయ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేట పోలేరమ్మ చెంత ఎమ్మెల్యే విజయశ్రీ ప్రత్యేక పూజలు

నియోజకవర్గ ప్రజల క్షేమమే నా ధ్యేయం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ..

ఘనంగా స్వాగతం పలికిన రఫీ భాయ్.

నియోజకవర్గ ప్రగతి, ప్రజా శ్రేయస్సు కోరుతూ ఆలయంలో భక్తిపూర్వక ప్రార్థనలు

స్వర్ణ సాగరం (నాయుడుపేట), మే 6.





నాయుడుపేట పట్టణ గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నాయుడుపేట టౌన్ పార్టీ అధ్యక్షులు రఫీ భాయ్ మరియు కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

**అమ్మవారి సన్నిధిలో భక్తి ప్రపత్తులు**

ఎమ్మెల్యే విజయశ్రీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాయుడుపేట పట్టణ మరియు మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాల మధ్య ఉండాలని ఆ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల క్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అమ్మవారి ఆశీస్సులతో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేస్తామని ఆమె పేర్కొన్నారు.

**తరలివచ్చిన ఎన్డీయే కూటమి శ్రేణులు**

ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు రఫీ భాయ్ తో పాటు స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. జాతర సందర్భంగా పట్టణంలో భక్తి భావం వెల్లివిరుస్తోందని, ఎమ్మెల్యే పర్యటనతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొందని రఫీ భాయ్ ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా అంకాళమ్మ అగ్నిగుండ ప్రవేశం



స్వర్ణ సాగరం నాగలాపురం మే 06:

నాగలాపురం మండల జానీకాపురం అంకాళమ్మా కొలుపు పురస్కరించుకొని బుధవారం రాత్రి భక్తులు,స్థానికులు, పిల్లలు పెద్దలు,అగ్ని గుండ ప్రవేశం వైభవంగా చేపట్టారు బాణసంచా,ప్రత్యక పూజల అనంతరం జరిగే మొదట్ట అగ్నిగుండ ప్రవేశం చేసిన తరవాత భక్తులు స్థానికులు అగ్ని గుండం ప్రవేశం చేసారు,పెద్ద సంఖ్యలు భక్తులు పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేసారు.

## ప్రతి గురువారం గ్రామ సచివాలయం వద్దే ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

నాయుడుపేట తహశీల్దార్ జి.యువరాజ్ సూచన.

స్వర్ణ సాగరం (నాయుడుపేట)మే 06.



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నాయుడుపేట తహశీల్దార్ కార్యాలయం సరికొత్త కార్యాచరణను ప్రకటించింది. అందులో భాగంగా ఒక నెల–ఒక గ్రామం నాలుగు సందర్శనలు అనే వినూత్న కార్యక్రమంలో తొలుత పుదూరు గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ యువరాజు మాట్లాడుతూప్రతి గురువారం మొత్తం 4 వారాలు మండల స్థాయి అధికారులందరూ పుదూరు గ్రామంలోనే పర్యటించనున్నారు. అందులో భాగంగా రేపు,మే 7వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటల నుండి పుదూరు గ్రామ సచివాలయం వద్ద "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.ఈ వేదిక ద్వారా ప్రజల వద్ద నుండే నేరుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించనున్నారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖతో పాటు అన్ని మండల స్థాయి అధికారులు హాజరవుతారు. కావున పుదూరు గ్రామ ప్రజలు తమకు ఉన్న భూ సంబంధిత వివాదాలు,రేషన్ కార్డులు,పెన్షన్లు లేదా ఇతర వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై అర్జీలను సిద్ధం చేసుకుని అధికారులకు సమర్పించాలని తహశీల్దార్ కోరారు.ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జనసేన నాయకుడు కొప్పల సురేంద్ర పితృమూర్తికి నివాళులర్పించిన ఏఎంసి ఉయ్యాల ప్రవీణ్.



స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 06.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం ద్వారకాపురం గ్రామం సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఐటీ కోఆర్డినేటర్ కొప్పల సురేంద్ర పితృమూర్తి ఉత్తరక్రియల కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ మరియు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన స్వర్గీయుల చిత్రపటానికి పూలమాలతో అంజలి ఘటించి ప్రగాఢ నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ కొప్పల సురేంద్ర గారిని మరియు వారి కుటుంబ సభ్యులను స్వయంగా కలిసి పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ తీవ్ర విషాద సమయంలో ఆ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు,స్థానికులు పాల్గొన్నారూ.

## శిరసనంబేడులో పిడుగుపాటుకు వ్యక్తి మృతి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 06.



తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం శిరసనంబెడు గ్రామంలోని పంట పొలాల్లో పిడుగు పడటంతో గొర్రెలు మేపుకుంటున్న సరసనం బెడు గ్రామానికి చెందిన సిద్ధార్థన(48) అక్కడికక్కడే మృతి చెందాడు.పిడుగుపాటుకు గురై మృతి చెందిన సిద్ధార్థన కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.పిడుగుపాటు కారణంగా మృతి చెందిన సిద్ధార్థన కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# స్త్రీ శక్తి భవనం నందు సాధారణ సర్వసభ్య సమావేశం

## అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహణ

## పాల్గొన్న ఉపాధ్యక్షులు వాటంగారి వెంకటరమణయ్య కారికాటి నిర్మల





స్వర్ణసాగరం వాకాడు

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఉపాధ్యక్షులు వెంకటరమణయ్య అధ్యక్షతన అభివృద్ధి అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పై,గ్రామీణ నీటి సరఫరా విభాగం, పంచాయతీరాజ్ శాఖల్లోని జరుగుతున్న పలు సమస్యలపై జడ్పీటీసీ రౌతు రామకృష్ణ ఎంపీటీసీ కారికటి నిర్మల స్పందించి విమర్శలు చేసారు. ఈ విషయం పై అభివృద్ధి అధికారి శ్రీనివాసులు వివరణ ఇచ్చారు అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ 2027 జనాభా గణన కార్యక్రమంలో భాగంగా 61 ఎన్యూమరేటర్లను నియమించి 117 హెచ్ఎల్బిలకు డిజిటల్ రూపంలో సర్వే నిర్వహిస్తున్నామని దానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వం దుగరాజుపట్నం పోర్టు కోసం 2040 ఎకరాలలో 1882 ఎకరాల ల్యాండ్ ఎక్విజిషన్ ప్రపోజల్స్ పంపిపారని దానిని త్వరలో పూర్తి చేసి మెగా ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటుందని ఆయన తెలిపారు. ఆధార్ క్యాంపులు , పి.డి.ఎస్. కార్డు సవరణలు వంటివి 12 సచివాలయాల ద్వారా ఉత్తమ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు అనంతరం విద్యాశాఖ అధికారి నయూమని మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బాలిరెడ్డిపాలెంలోని ప్రభుత్వ పాఠశాలలో 517 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచారని ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ఉత్తమ ఫలితాలు అందిస్తున్నాయని కనుక రాబోయే జూన్ నుంచి తల్లిదండ్రులు అప్రమత్తమై డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాల ఎంచుకోవాలని ఆయన కోరారు. వాకాడు మండలంలో ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉందని 137 మంది ఉపాధ్యాయులు ఉండవలసి ఉంటే ప్రస్తుతం 64 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని ఉపాధ్యాయుల కొరత లేకుండా చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటరమణయ్య, జడ్పీటీసీ రౌతు రామకృష్ణ, ఎంపీటీసీ కారికటి నిర్మలమ్మ, విద్యాశాఖ అధికారి నయుమ్ అలీ, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్స్ ,రెవెన్యూ అధికారులు, ఆయా శాఖల మండల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 30 లోనే పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలి

## పోరాటం తీవ్రతరం చేస్తాం

## – సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి



రేణిగుంట స్వర్ణ సాగరం మే 06

రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలోని సర్వే నెంబర్ 30 లో పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద పేదలందరూ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరములుగా ఈ సర్వే నెంబర్ 30 లో పేదలకు ఇంటి స్థలాలు పోరాటం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పేదలకు ఇంటి స్థలాలు మాత్రం ఇవ్వలేదు. ప్రజలందరూ పోరాడుతా ఉంటే పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా గత ప్రభుత్వం అక్రమంగా ఈ స్థలాన్ని అమ్ముకోవడం జరిగిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ జరిగిన పోరాటం ఫలితంగానే అక్రమంగా నిర్మించిన ఇండ్లను ప్రస్తుత ప్రభుత్వం తొలగించిందన్నారు. మన ముఖ్యమంత్రి కుమారుడు ప్రస్తుత మంత్రి నారాలోకేష్ బాబు గతంలో జరిగిన పాదయాత్రలో భాగంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి పేదలకు అందరికీ ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామిని నిలబెట్టుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ని కూడా కోరడం జరిగిందన్నారు. అయినా ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేని దానివల్ల ప్రజలందరూ ఈ నిరసన కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందన్నారు. ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చే అంతవరకు ఈ పోరాటాన్ని ఆంచలంచలుగా ఉధృతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల పట్ల సానుకూలతతో సర్వే.నెం .30లో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టి రేణిగుంట మండల కార్యదర్శి వైయస్ మణి అధ్యక్షత వహించగా మహిళా సంఘం నాయకురాలు పూమణి,
శారద, అజ్జమ్మ, గోవిందమ్మ, నాయకత్వం వహించగ, ఎస్ఎన్ పురం, గంగుంట, నేతాజీ కాలనీ, అంబేద్కర్ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దంపతులకు టీడీపి నాయకులు ఎస్.జె. రాజేష్ నివాసంలో ఘన స్వాగతం





## పోలేరమ్మ జాతర వేళ రాజేష్ ఇంటి వద్ద అంబరాన్నంటిన సంబరాలు

## బాణసంచా హోరు.. యువత కేరింతల మధ్య ఎమ్మెల్యే దంపతులకు ఘన సత్కారం

స్వర్ణసాగరం (నాయుడుపేట)మే 6.

నాయుడుపేట పట్టణంలో శ్రీ పోలేరమ్మ తల్లి జాతర ఉత్సవాలు పర్వదిన శోభను సంతరించుకున్నాయి. ఈ పవిత్ర పండుగ సందర్భంగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ , వారి దంపతులు బుధవారం నాయుడుపేటలోని ప్రముఖ టీడీపీ నాయకులు ఎస్.జె. రాజేష్ గారి నివాసాన్ని సందర్శించారు.

**ఘన స్వాగతం – బాణసంచా హోరు**

ఎమ్మెల్యే దంపతులు రాజేష్ ఇంటికి చేరుకున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ యువత మరియు రాజేష్ అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొడుతూ, బాణసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. పట్టణ రాజకీయాల్లో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. రాజేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులకు 'రాజ మర్యాదలు' చేస్తూ అత్యంత వైభవంగా ఆహ్వానం పలికారు.

**అభిమానంతో సన్మానం**

ఎస్.జె. రాజేష్ ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. జాతర సందర్భంగా పట్టణంలో ఉన్న భక్తి వాతావరణం గురించి, ప్రజల స్పందన గురించి ఈ సందర్భంగా వారు చర్చించారు. రాజేష్ ఆత్మీయతకు ఎమ్మెల్యే విజయశ్రీ ముగ్ధులయ్యారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందడిలో ఎమ్మెల్యే పర్యటన మరియు రాజేష్ నివాసంలో జరిగిన ఈ వేడుక పట్టణమంతటా చర్చనీయాంశంగా మారింది.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి.





## అన్నం పరబ్రహ్మ స్వరూపం సన్నారెడ్డి దయాకర్ రెడ్డి.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 06.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలో మూడు రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్న నాయుడుపేట పోలేరమ్మ జాతర మహోత్సవంలో భాగంగా మూడవరోజు ఆఖరి రోజు నా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మస్వరూపం కావున భోజనాన్ని ఎవరు వృధా చేయకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవంగా నాయుడుపేట శ్రీ పోలేరమ్మ జాతర







స్వర్ణ సాగరం (నాయుడుపేట) మే 06.

గత 52 ఏళ్లుగా నాయుడుపేట పట్టణంలో సంప్రదాయ పద్ధంగా నిర్వహిస్తున్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని కుమ్మరి మిట్ట ప్రాంతంలో అమ్మవారి పుట్టినిల్లు అయిన కుమ్మరి ఇంట శ్రీ పోలేరమ్మ ప్రతిమను భక్తిశ్రద్ధలతో తయారుచేసి మెట్టినిల్లు అయిన శెట్టిపల్లి వారి వీధికి తరలించారు. అక్కడ అమ్మవారిని అలంకరించి, బేరిపేట మహాలక్ష్మి అమ్మ గుడి వద్ద నుండి తీసుకువచ్చిన పూలరథంపై గ్రామోత్సవం నిర్వహించారు.అనంతరం బుధవారం తెల్లవారుజామున పోలేరమ్మ గుడి వద్దకు తీసుకువచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తడికెల గుడిలో పీఠంపై ప్రతిష్టించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని,పూజల నిర్వహించే ముక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని తడికల గుడి నుండి తరలించి పోలేరమ్మ చావడిలో ఉంచారు. అనంతరం బేరిపేటలోని మహాలక్ష్మి గుడి వద్ద నుండి తీసుకువచ్చిన పూలరదంపై అమ్మవారి విగ్రహాన్ని ఉంచి బాణాసంచా వేడుకల మధ్య ఊరేగింపు నిర్వహించారు.గ్రామ సరిహద్దులో పోలేరమ్మ నిమజ్జనం నిర్వహించడంతో జాతర ముగిసింది జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాయుడుపేట డిఎస్పీ చెంచు బాబా ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు, కమిటీ సభ్యులు, ఎండోమెంట్ ఈవో కే నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులతో పాటు మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అమృత సరళ దంపతులు, పలువురు నాయకులు,అధికారులు జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించి మొక్కలు తీర్చుకున్నారు.